

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు : 10


# ముత్తూట్ ఫైనాన్స్.. సిబ్బందిపై చర్యలేవి?

- ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకులో బంగారానికి గ్యారెంటీ లేదు..!
- బంగారం తాకట్టు పెట్టిన .. బాధితుల్లో గందరగోళం నెలకొంది
- ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకులో బంగారం మాయంపై.. అచ్చంపేట పీఎస్ లో పిటిషన్ దాఖలు
- పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్.. విశ్వసనీయమైన సమాచారం
- బాధితులు ఫిరాదు చేస్తే ముత్తూట్ ఫైనాన్స్ పై చర్యలు తీసుకుంటాం
- అచ్చంపేట ఎస్సై విజయభాస్కర్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ముత్తూట్ ప్రవేట్ బ్యాంకులో తమ అవసరాల నిమిత్తం అచ్చంపేట పట్నానికి చెందిన యాదమ్మ మహిళ తొమ్మిది తోలాల బంగారాన్ని తాకట్టు పెట్టి ఏడు లక్షల రూపాయలు రుణం తీసుకోగా.. అట్టి బంగారాన్ని బ్యాంకు సిబ్బంది రాబరీ చేసి..? లింగాల మండల కేంద్రంలోని కనకాచారి అలియాస్ (రామాచారి) వద్ద బంగారాన్ని కలిగించి సొమ్ము చేసుకున్న మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్న సంఘటన విషయం విధితమే కాగా శుక్రవారం రోజు బాధితురాలు అచ్చంపేట పిఎస్ లో ముత్తూట్ ఫైనాన్స్ సిబ్బంది మేనేజర్ నాగరాజు, హరీష్ ఇరువురిపై అచ్చంపేట పిఎస్ లో పిటిషన్ దాఖలు చేసింది.

# తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎసకి ఉజ్వల భవిష్యత్తు!



- కెసిఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారు
- మోసాల హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- అచ్చంపేట కార్యకర్తలు రాష్ట్రానికి ఆదర్శనీయం
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- బిజెపి కాంగ్రెస్ పదుల కోసం ఏర్పడ్డ పార్టీలు
- టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి పుట్టిన పార్టీ
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి
- టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలోకి వచ్చా
- ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- అచ్చంపేట కార్యకర్తలకు అన్ని విధాలుగా అండ ఉంటా అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- అచ్చంపేట కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

# చిరుత పులి సంచారం

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలి



## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మున్సిపల్ ఎంపీడీవోలు, కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మంజూరైన7వేల ఇందిరమ్మ గృహాల్లో ఇప్పటివరకు 1,078 బేస్మెంట్ దశకు, 3,850 మార్క్ అవుట్ దశకు చేరుకున్నాయని తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి మంచి పురోగతి సాధించినప్పటికీ, అదే వేగాన్ని కొనసాగించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో కొంతమంది అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు పనుల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు.

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలో వాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు .. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటి వి జరగకుండా చూడాలని కృష్ణారావు అన్నారు.ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని కృష్ణారావు అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు..

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో వరలక్ష్మి వ్రతాలు

**కోరుట్ల :** పట్టణంలోని ఆదర్శ్ నగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు.. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు.. ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు.. సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు.. అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..

## చిగురిస్తున్న ఆశలు...?

**కష్టాల వెనక సుఖం ! దుఃఖం ! వెనక ఆనందం చీకటి వెనక వెలుగు ఉంటుందన్నది పెద్దలు చెప్పిన మాటలు...**



**చిన్నంబాయి మండలం ప్రజా జ్యోతి ఆగస్టు 8** ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటలకు జట్రపోలు గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా సంబంధించిన నిర్వాసితులు జట్రపోలు మంచాలకట్ట మల్లేశ్వరం ఇతర గ్రామాల నిర్వాసితులు ఈరోజు అత్యవసర సమావేశం జట్రపోలు గ్రామంలో ఏర్పాటు చేయడం ముఖ్య అతిథులు డాగోజీ. గోవిందు సెబీర్ అలీ నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితులు ఏ పిలుపునిచ్చిన అందరూ కలిసికట్టుగా రావాలని దశానిర్దేశ చేశారు నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందని, త్వరలోనే దీనిపై అత్యున్నత సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితుల సమస్యలపై పలువురు మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 98 జీవో నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హేచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మి ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం



చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టీ ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్- మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

# శాంతినికేతన్ స్కూల్ లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





**కల్వకుర్తి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శాంతినికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీరు మాకు రక్ష...మేము మీకు రక్ష. మనం అందరం దేశానికి, ధర్మానికి రక్ష అనే సందేశంతో కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐ మాధవ రెడ్డి, సబ్ జైలు జైలర్ చంద్ర శేఖర్, ఆయ శాఖల సిబ్బంది, జైలు ఖైదీలకు పాఠశాల చిన్నారులు రాఖీని కట్టి స్వీట్ తినిపించారు. అనంతరం రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ.. వెలకట్టలేని బంధాలు, అనుబంధాలను గుర్తుచేసేది రక్షాబంధన్ అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు దేశభక్తిభావం, బంధాలు, అనుబంధాల విలువలు తెలియజేయాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సుజిత రెడ్డి,ఇంచార్జి కే. శశికళ, పాఠశాల యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్ వుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు

**నారాయణపేటలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం:ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు**



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి):** పండుగ సాయన్న జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి మరియు వర్ధంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయాలని గౌరవం శాసనసభ్యురాలు పర్ణిక రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడాల, మాత్స్య శాఖ మరియు యువజన సర్వీసుల మంత్రివర్యులు ముదిరాజ్ ముద్దుబిడ్డ డాక్టర్ వాకిటి శ్రీహరి త్వరలో కలిసి వినతి పత్రం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటుకు తగిన స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా ముదిరాజ్ సంఘం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇదే కార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య మాట్లాడుతూ ముదిరాజులకు పండుగ సాయన్న జీవితం ఆదర్శప్రాయంగా ఉందని పండుగ సాయన్న ఆశయాలను అందరూ యువకులు, ముదిరాజులు, బీసీలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడుతూ 1860 నుంచి 1890 మధ్యకాలంలో తన పోరాటాలను పెత్తందారులపై, భూస్వాములపై,పట్వారి లపై కొట్లాడి పెద్దోన్ని కొట్టి పేదోలకు పంచు అనే నినాదంతో జీవించిన పండుగ సాయన్న జీవితం అందరికీ ఆదర్శంగా ఉండాలని త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని నారాయణపేట జిల్లాలో ఏర్పాటుకు కచ్చితంగా కమిటీ ఏర్పాటు చేసుకొని విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ భాజపా అధ్యక్షులు పోశల్ వినోద్ జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్, పళ్ళ వెంకట్రాములు, మ్యాకల హన్మంతు, డాక్టర్ కాకర్ల భీమయ్య, గోవిందుగేరి గోపాల్, ఆకుల వెంకటేష్, ల్యాబ్ నర్సింహా, సంజీవ్ ప్రకాష్, గుడుగు లక్ష్మమన్, రామకృష్ణ భైరంకొండ, దుబాయ్ వెంకట్రాములు, హన్మంతు పళ్ళ నవీన్ కుమార్, సాయిలు, మన్నే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# "వరలక్ష్మి వ్రత పర్వదినం, సందర్భంగా.. పెద్ద మారూర్



**చిన్నంబావి మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు 8 శుక్రవారం** చిన్నంబావి మండల పెద్ద మారూర్ గ్రామంలో శ్రీ శ్రీ సీతా రామ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుణ్య గడియలో వరలక్ష్మి వ్రతం ఆచరించడం హిందూ సమాజానికి సాంప్రదాయంగా వస్తుంది. శ్రావణ పూర్ణిమ, రక్షాబంధన్ పర్వదినానికి ముందు వరలక్ష్మి వ్రతం వస్తుంది. ఆంధ్ర తెలంగాణ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర యుపి రాష్ట్రాల్లో విస్తృతంగా శ్రావణ శుక్రవారం (జూలై -ఆగస్టు) వరలక్ష్మి వ్రతం నిర్వహించుకోవడం సదాచరంగా వస్తున్నది. లక్ష్మీ దేవికి నివాళిగా వివాహిత స్త్రీల ఈ పర్వదినం సందర్భంగా ఉపవాసం ఉంటూ, వారి భర్తలతో పాటు కుటుంబ సభ్యుల శ్రేయస్సు సంక్షేమాల కోసం వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు "వర" అంటే లక్ష్మీ దేవి తన భక్తులకు ప్రసాదించే వరాలు అని అర్థం చేసుకోవాలి. విష్ణువు సాహధర్మచారిణిగా. వరలక్ష్మి మహాలక్ష్మి దేవి యొక్క ప్రతిరూపంగా కొలుచుకుంటారు. " "వరాలను ప్రసాదించే లక్ష్మి దేవత ను వరలక్ష్మి గా కొలుచుకుంటాన్నా .అన్నారు కార్యక్రమాలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** భూ భారతి రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ తహసీల్దార్ కార్యాలయాల్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యాలయ సమయానికి ఆలస్యంగా వచ్చే ఉద్యోగులను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 'భూభారతి' దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులందరూ నిర్ణీత సమయానికి కార్యాలయానికి హాజరు కావాలని, కార్యాలయ క్రమశిక్షణను పాటించాలని సూచించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, రికార్డు గదిలోని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పెబ్బేరులోని సత్యసాయి రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి ఎఫ్ సి ఐ కి సమర్పించవలసిన సి ఎం ఆర్ బియ్యాన్ని వేగంగా అందించాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రతిరోజు ఒక ఏసీకే ధాన్యాన్ని సమర్పించాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ పనులను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



**పెబ్బేరు ఆగస్టు08(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతగా ఉండేటట్లు పనులు చేపట్టాలని అన్నారు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలాన్ని నిర్మాణ నిధులను కేటాయించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసులు, రాము, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, బాల్ రాజు, పరశురాం, ఆతిఖ్ పాషా, నాగరాములు,బలపాల రమేష్, వెంకటేశ్వర గౌడ్, బాలరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలి






:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల ఆగస్టు08(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మున్సిపల్ ఎంపీడీవోలు, కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మంజూరైన7వేల ఇందిరమ్మ గృహాల్లో ఇప్పటివరకు 1,078 బేస్మెంట్ దశకు, 3,850 మార్క్ అవుట్ దశకు చేరుకున్నాయని తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి మంచి పురోగతి సాధించినప్పటికీ, అదే వేగాన్ని కొనసాగించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో కొంతమంది అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు పనుల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. ఇలాంటి ధోరణి సహించేది లేదని హెచ్చరిస్తూ, పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇళ్లు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆదేశించారు. అన్ని మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను త్వరితగతిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ నందు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలకు ఇసుక బుకింగ్ కోసం లాగిన్ ఐడీలు అందజేస్తామని, లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, హౌసింగ్ డీ.ఈ. కాశీనాథ్, అన్ని మండలాల ఎంపిడిఒలు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి

**పెబ్బేరు ఆగస్టు 08 (ప్రజా జ్యోతి )** బడుగు బలహీన వర్గాలను బానిసత్వం నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి విముక్తి చేయడానికి ప్రజలందరి స్వేచ్ఛ,సమానత్వం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం కోసం కులాల, మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తెలంగాణ బందుక్ ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని ఈరోజు పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, గోనెల సహదేవుడు,జిల్లా డైరెక్టర్ సొప్పరి బీసుపల్లి, సంగనమోని శ్రీనివాసులు, గొడుగు శాంతయ్య, చింతకాయల భీముడు, వెంకటేష్, ఆనంద్, గోనెల కురుమూర్తి, సురేష్ బాలరాజు, దేవి ప్రసాద్. రాముడు, రఘు,



భాను, సాయి, గణేష్ మరియు పెబ్బేరు మండల మత్స్యకార సొసైటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# నేడు బూనేటి ఆంజనేయ స్వామి జాతర మహోత్సవాము

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు08:కొత్తపల్లి మండలంలోని నేడు భూనేడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ చాకలి పురుషోత్తం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి ఒకటి గంటల వరకు స్వామివారికి ఊరేగింపుగా భూనీడు శివారులో ఉన్న పెద్దబావి నుండి జల్లిబిందె కార్యక్రమం. అనంతరం మధ్యాహ్నం ఒకటి గంటలకు స్వామివారికి అభిషేకం రాత్రి సంకీర్తన భజనలు అదేవిధంగా రాత్రి 9 గంటల నుండి రెట్టపట్ల కార్యక్రమం ఉంటుంది. ముగ్గురిని ఓడించిన వారికి కొబ్బరికాయ ఐదుగురు మీ ఓడించిన వారికి వెండి కడియం ఇవ్వబడుతుందాని, అదేవిధంగా ఆదివారం తెల్లవారుజామున



రథోత్సవం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . జాతర మహోత్సవాలు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ డే కేర్ సెంటర్ ను లోపాలు లేకుండా నిర్వహించాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు08(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వసతుల కోసం పూర్తిస్థాయి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "అటల్ వయో అభివృద్ధి యోజన" పథకం కింద మంజూరైన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించేందుకు అవగాహన ఒప్పందం (ఎం ఓ యు)కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా మహిళా, శిశు మరియు వికలాంగుల సంక్షేమ అధికారిణి సునంద,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.రమేష్ ల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ డే కేర్ సెంటర్‌ను ప్రతిష్టాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే కాకుండా మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వసతుల కోసం తాను పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని సునంద, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సంగాల అయ్యప్ప రెడ్డి, సభ్యులు విశ్రాంత జిల్లా లెప్రసి అధికారి మల్లికార్జున్, నెట్‌వర్క్ ఇంజనీర్ బండారి పాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి దేవస్థానం వద్ద ముమ్మరంగా కొనసాగుతున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి చిన్న చింతకుంట మండలంలోని కురుమూర్తి దేవస్థానం వద్ద ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి జరుగుతున్న పనులను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పరిశీలించినరు. నిర్మాణం పనులు వేగవంతంగా జరగాలని ఆయన కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట అధికారులు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు**

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : టౌన్ - ఆగస్ట్ 08 ప్రజా జ్యోతి** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కలెక్టర్ బడావత్ సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొని,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకంలో మంజూరైన కొత్త రేషన్ కార్డులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదల పట్ల తీవ్ర అన్యాయం చేసిందని పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండి ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందని అన్నారు. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు, తిరుపతి గౌడ్, ప్రతినిధులు, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం






**- ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ.వెంకటేశ్**

42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ.వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ లు బీసీలను మోసం చేసే పార్టీలు అని ఆరోపించారు. గతంలో హదావిడిగా ఒక్కనెలలోనే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపినా ఎందుకు చేయడం లేదని బీజేపీ నాయకులకు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ పై ఉన్న ప్రేమ బడుగులపై లేదా అని అన్నారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం నుంచి తరలివెళ్లినట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలందరూ ఏకమై ధర్నాకు వెళ్లడం జరిగిందన్నారు. బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఇండియా కూటమి ఎంపీలు పాల్గొని మద్దతు తెలిపినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ జగ్గారి శ్రీధర్ రెడ్డి యస్, శ్రీనివాసులు

**చిన్నంబావి (ప్రజా జ్యోతి) ఆగస్టు 8 శుక్రవారం** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో దేవా,శివా రెడ్డి వారి ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ జగ్గారి శ్రీధర్ రెడ్డి ఎస్ శ్రీనివాసులు పాల్గొని దేవా,శివా రెడ్డి వారికీ



శాలువా తో సన్మానం చేయడం జరిగింది. దేవా,శివా రెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ జగ్గారి శ్రీధర్ రెడ్డి ఎస్ శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ జగ్గారి శ్రీధర్ రెడ్డి యస్, శ్రీనివాసులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితుడు గౌరవ, అధ్యక్షులు పెబ్బేటి నారాయణ రెడ్డి, శ్రీశైలం నిర్వాసితులు పరామర్శించారు



**చిన్నంబావి మండలం, (ప్రజా జ్యోతి)ఆగస్టు 8 శుక్రవారం** చిన్నంబావి మండలం కాలూరు గ్రామానికి చెందిన పెబ్బేటి నారాయణరెడ్డి గత 20 రోజుల క్రిందట లక్ష్మీపల్లి స్టేజి దగ్గర బైక్ అదుపు తప్పి కింద పడిపోయారు ముక్కుకు బలమైన గాయం కావడంతో హైదరాబాద్ ప్రవేట్ హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందిన తర్వాత నిన్న తన సొంత గ్రామమైన కాలూరు గ్రామానికి రావడంతో విషయం తెలుసుకున్న వివిధ గ్రామాల శ్రీశైలం నిర్వాసితులు దాగోజి గోవిందు ఎస్, శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి శుక్రవారం పెబ్బేటి నారాయణ రెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దాగోజి గోవిందు ఎస్, శ్రీనివాసులు కృష్ణ భాస్కర్ రెడ్డి మద్దిలేటి చెల్లెపాడు. శ్రీనివాసులు హొటల్ ఉసెన్ నాయుడు ఎండీ. షేబీర్ అల్లీ రాఘవేంద్ర శెట్టి తదితరులు నిర్వాసితులు పాల్గొన్నారు

# పెబ్బేరులో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



పెబ్బేరు ఆగస్టు 08( ప్రజా జ్యోతి) మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి సన్నిధానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతమహొత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వందలాదిమంది మహిళలచే అమ్మవారి నామస్మరణ పలికిస్తూ, మంగళ హారతులతో ప్రత్యేక పూజలతో వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

# మల్దకల్ ఏపిఎంగా భీంసేన్ నాయుడు



**మల్దకల్ ఆగస్టు 8(ప్రజాజ్యోతి డివిజన్):**మల్దకల్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం నూతన ఏపీఎంగా భీమసేన్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. కొత్త ఏపీఎంకు, ఏపీఎంనరహరి సీసీలు జయన్న, మల్దకల్, సలోమి, వీరమ్మ, వెంకటేష్, అకౌంటెంట్ సంధ్య, వికలాంగుల సిబ్బంది స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం నరహరి ధరూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. మండలం లోని మహిళలకు రుణాలను ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.

# శ్రీశ్రీ సీతా రామ ఆంజనేయ స్వామి అమ్మవారి ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

**చిన్నంబావి మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు 8 శుక్రవారం** చిన్నంబావి మండల పెద్ద మారూర్ గ్రామంలో శ్రీ శ్రీ సీతా రామ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుణ్య గడియలో వరలక్ష్మి వత్రం ఆచరించడం హిందూ సమాజానికి సాంప్రదాయంగా వస్తుంది. శ్రావణ పూర్ణిమ, రక్షాబంధన్ పర్వదినానికి ముందు వరలక్ష్మి వ్రతం వస్తుంది. ఆంధ్ర తెలంగాణ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర యుపి వ్రతం నిర్వహించుకోవడం సదాచరంగా వస్తున్నది. లక్ష్మీ దేవికి నివాళిగా వివాహిత స్త్రీల ఈ పర్వదినం సందర్భంగా ఉపవాసం ఉంటూ, వారి భర్తలతో పాటు కుటుంబ సభ్యుల శ్రేయస్సు సంక్షేమాల కోసం వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు "వర" అంటే లక్ష్మీ



దేవి తన భక్తులకు ప్రసాదించే వరాలు అని అర్థం చేసుకోవాలి. విష్ణువు సాహధర్మచారిణిగా. వరలక్ష్మి మహాలక్ష్మి దేవి యొక్క ప్రతిరూపంగా కొలుచుకుంటారు. " "వరాలను ప్రసాదించే లక్ష్మి దేవత ను వరలక్ష్మి గా కొలుచుకుంటూన్నా అన్నారు కార్యక్రమాలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధి పథకాలు తేవడంలో జడ్చర్ల ఎమ్మెల్యే ముందంజ

- జడ్చర్ల విద్యా రంగంలో మరో మైలురాయి
- బాలానగర్ మండలం పెద్దయిపల్లిలో ప్రతిష్ఠాత్మక జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు
- పెద్దాయిపల్లి లో ఇదివరకే మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్
- నవోదయ మంజూరు కు ఎంపీ డీకే అరుణ సహకారం
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారి కృషికి ఫలితంగా మరో ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ
- ఎంపీకి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృతజ్ఞతలు



**జడ్చర్ల నియోజకవర్గం, ఆగస్టు 08, ప్రజా జ్యోతిబీ** జడ్చర్ల నియోజకవర్గానికి విద్యారంగంలో మరో గర్వకారణమైన అవకాశం లభించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో స్థాపించబోయే పెద్దయిపల్లిలో ఏర్పాటు కానుంది. నవోదయ ను జడ్చర్ల నియోజకవర్గం లోని పెద్దాయిపల్లి లో ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించి మంజూరు లో కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే పెద్దయిపల్లిలో రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం, మహబూబ్‌నగర్ జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యా రంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతున్నదానికి నిదర్శనం. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు, కేంద్రాన్ని ఒప్పించేందుకు కృషి చేసిన ఎంపీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నవోదయ విద్యాలయం ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నతమైన విద్యను ఉచితంగా అందించడంతో పాటు, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని అనిరుధ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధన్వాడలో ఘనంగా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు





**ధన్వాడ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న ముదిరాజ్ 165 వ జయంతి మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నీరటి నర్సిములు నాయుడు మాట్లాడుతూ పండుగ సాయన్న ఒక ముదిరాజ్ కుటుంబం లో జన్మించి పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసి బానిస సంఖ్యలను తెంచి వారి జీవితాలలో వెలుగులు నింపాడని అదేవిధంగా దొరలపై పెత్తందారులపై పోరాటం చేసి పేదలకు అండగా ఉన్నాడని తెలిపారు. అదేవిధంగా ఆయన ఆశయ సాధనలో ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, జట్రం గోవర్ధన్ మాజీ ఎంపిటిసి, సంద బాల నరసింహులు ఉపాధ్యక్షులు, మాణిక్యాల శివరాములు, సంద బాలరాజు, ఆనంద్, శ్రీహరి, శ్రీనివాసులు, రాజు, రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, లక్ష్మన్న, బోడ సత్తయ్య, బోయ రవికుమార్, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండ గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండా గోవర్ధన్ రెడ్డి తల్లి కొండా సత్యమ్మ మరణించడంతో శుక్రవారం కొండా సత్యమ్మ గారి భౌతిక దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పరామర్శించినరు. అనంతరం దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయి పల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త శేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల సాయన్న జయంతి వేడుకలు ఘనంగా



**(ప్రజా జ్యోతి) ఆగస్టు/ 8/2025/** పండుగ సాయన్న 1840–నుంచి–1900 మధ్యకాలంలో చెందినవారు. అతని తల్లి సాయమ్మ తండ్రి అనంతయ్య. సాయన్న తెలంగాణలోని మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం మెరుగోని పల్లె గ్రామానికి చెందినవాడు. సాయన్న గ్రామాల్లో క్రీడల్లో అరితేరిన వాడు... 40 కేజీల గుండును ఎడమ చేతితో లేపేవాడు... ఎద్దుల బండ్లను ఒంటిచేత్తో విసిరేవాడు... ఎదలకు సహాయం చేయాలంటే ఎంతో ప్రోత్సాహంతో ముందు ఉండి నడిచేవాడు. అతడు ప్రజల పట్ల ఆదిపత్య యుద్ధం చేశాడు.. భారత్ స్వాతంత్రోద్యమ కాలంలో నిజం రాజులకు వెన్ను చూపకుండా పోరాడి గెలిచిన ధీరుడు. తిరుగుబాటులో సృష్టించిన యోధుడు. ఈ సమాంతర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించబడినవాడు పండుగలు సాయన్న పండుగ సాయన్న. 18 లో శతాబ్దం చివరలో జీవించిన ప్రజా వీరుడు. పండుగ సాయన్న వయసు 35–38 వయసులోనే.. ప్రజల కోసం పోరాడుతూ ప్రాణాలను సైతం త్యాగం చేశాడు. తెలంగాణలో పండుగల సాయన్న రాబిన్ హుడ్ ప్రజా కొట్టి పేదవారికి పెట్టే పని మాత్రమే చేయకుండా. భారత స్వాతంత్ర ఉద్యమంలో మొగుల్ తిరుగుబాటులో ముందుండి నడిపించేవాడు... ఇలా చెప్పు పోతే ఎన్నో మరెన్నో పండుగ సాయన్న చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రతి గ్రామంలో పండుగ సాయన్న జయంతిని జరుపుకోవాలని. మనవి. ఈ రోజు కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో.. పండుగ సాయన్న జయంతిని ఘనంగా జరుపుకున్నారు.. ఇట్టి కార్యక్రమంలో.. గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు యువకులు. అందరూ పాల్గొన్నారు. ఆనందు, శ్రీనివాసులు ,తిప్పయ్య, మల్లికార్జున్, వెంకటేష్ రాయప్ప ,దుకాణం దుకాణం వెంకటప్ప, మాదేవ్, తారేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి సంచారం






భయాందోళనలలో కొత్తపాలెం గ్రామస్తులు

చిరుత పులి జాడలే అని నిర్ధారిస్తున్న అటవీశాఖ అధికారులు

**గద్వాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 08**:జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామములో చిరుత పులి సంచారం భయాందోళనలో ఉన్న గ్రామస్తులు రెండు రోజుల నుండి గుర్తు తెలియని జంతువు దాడిలో ఆవు దూడ,కోడెదూడ మృతి చెందడంతో గ్రామస్తులలో ఆందోళన మొదలైంది. మొదట గుర్తు తెలియని జంతువు అయిండొచ్చని అందరు అనుమానాలు వ్యక్తం చేశారు.శుక్రవారం మరో మారు గుర్తు తెలియని జంతువు దాడి లో కోడెదూడ మృతి చెందడంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగ శుక్రవారం కొత్తపాలెంకు చేరుకున్నారు.పరిసర ప్రాంతాలను పరిశీలించారు కొన్ని చోట్ల జాడలు కనపడటంతో చిరుతవే అని ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది అని పారెస్ట్ అధికారులు తెలిపారు. చుట్టుపక్క గ్రామస్తులు మరియు పశువులు, మేకలు మేపే వ్యక్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాబిన్ వుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు

పండగ సాయన్న ఆశయాలను కొనసాగిద్దాం

**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఆగస్టు 8:** ఘనంగా తెలంగాణ రాబిన్ వుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు పండుగ సాయన్న ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పండుగ సాయన్న అడుగుజాడల్లో నడవాలని మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వివిధ మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయాలని అన్నారు. పండుగ సాయన్న బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని భూస్వాములకు పెత్తందారులను ఎదిరించి బీద ప్రజలకు అన్నం పెట్టిన మహానుభావుడని వారు తెలిపారు. త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటుకు తగిన స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా ముదిరాజ్ సంఘం ప్రయత్నం చేస్తున్నామని వారు తెలిపారు. చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పండుగ సాయన్న జీవితం ఆదర్శప్రాయంగా ఉందని పండుగ సాయన్న ఆశయాలను అందరూ యువకులు,



ముదిరాజులు, బీసీలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని1860 నుంచి 1890 మధ్యకాలంలో తన పోరాటాలను పెత్తందారులపై భూస్వాములపై,పట్వారి లపై కొట్లాడి పెద్దోన్ని కొట్టు పేదోలకు పంచు అనే నిదానంతో జీవించిన వ్యక్తి పండుగ సాయన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు. అధ్యక్షులు బోయిని గోపాల్. కార్యదర్శి రాకం కేశవులు. గిరమోని అంజిలయ్య. తిరుపతయ్య. బి ఆంజనేయులు. బి సాయిలు. బి నర్సప్ప. జి వెంకటయ్య. బిజెపి రాష్ట్ర నాయకులు ఏవి రాములు. లక్ష్మీనారాయణ. డి వెంకటయ్య. సాయి. మల్కయ్య. వెంకటేష్. గోపాల్. మాజీ సర్పంచ్ హనుమంతు. వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని డోకూర్ సమీపంలో ఉన్న తపోవన్ హై స్కూల్ లో శుక్రవారం ఆర్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అంటూ ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష,




కరిష్మా, మౌనిక, లత పాల్గొన్నారు.

## ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహణ



**మహబూబ్ నగర్ ఆగస్టు 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన బాలుర వసతి గృహం, బోయపల్లి రోడ్, మహబూబ్ నగర్ నందు ఉదయం 11.30 గంటలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన అన్ని ఆదివాసీ నాయకులు, మేధావులు, యువతి యువకులు , ఉద్యోగులు, రాజకీయ నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## నేడు శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో గంప జాతర




**మల్దకల్ ఆగస్టు08(ప్రజా జ్యోతి డివిజన్):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర శ్రావణ మాస శనివారం సందర్భంగా శనివారం గంప జాతర జరుగుతుందని ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం దేవాలయంలో శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని,సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవలో దేవరగట్టు దగ్గరకు వెళ్లి పూజల అనంతరం దశమి కట్టవరకు మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు,గంప జాతర జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా శిశుపాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు..



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో స్థానిక శ్రీ వాణి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టుకుంటూ నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనమందరం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** జిల్లాలో యూరియా కొరత ఏర్పడకుండా మండలాల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, స్టాక్ పూర్తిగా అయిపోకముందే ఉన్నతాధికారులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ తో కలిసి అన్ని మండలాల ఎంఏవోలు, ఏఈఓ లతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఏర్పడకుండా మండలాల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్టాక్ పూర్తిగా అయిపోకముందే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రైతులకు అవసరమైనంత మాత్రమే యూరియా బస్తాలు విక్రయించాలని, అవసరానికి మించి అదనంగా యూరియా బస్తాలు విక్రయిస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. కాబట్టి వ్యవసాయ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి అన్ని ఫర్టిలైజర్ దుకాణాలు, పిఎసిఎస్ లలో సేల్ రిజిస్టర్ లను తనిఖీ చేయాలన్నారు. ఈ విషయంలో చాలా స్ట్రిక్ట్ గా పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఒక ఎకరానికి రెండు బస్తాలు మాత్రమే విక్రయించాలని, ఒకవేళ ఎవరైనా రైతులకు అదనంగా కావాలంటే మళ్ళీ 15 రోజుల తర్వాత వచ్చి తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సూచించారు. రైతులకు యూరియా విక్రయించేటప్పుడు




పట్టాదార్ పాస్ బుక్ సేకరించాలన్నారు. ఇష్టం వచ్చినట్లుగా యూరియా బస్తాలను విక్రయించడానికి వీల్లేదని సూచించాలన్నారు. వ్యవసాయేతర పనుల్లో యూరియాను దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుందని ఈ విషయంలో జాగ్రత్త పడాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్ దుకాణాలు, పిఎసిఎస్ లలో తనిఖీలు చేస్తూ ఉండాలని, స్టాక్ బోర్డులను, రిజిస్టర్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, సాంకేతిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎసకి ఉజ్వల భవిష్యత్తు!

- కెసిఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారు
- మోసాల హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- అచ్చంపేట కార్యకర్తలు రాష్ట్రానికి ఆదర్శనీయం
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- బిజెపి కాంగ్రెస్ పదుల కోసం ఏర్పడ్డ పార్టీలు
- టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి పుట్టిన పార్టీ
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి
- టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలోకి వచ్చా
- ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- అచ్చంపేట కార్యకర్తలకు అన్ని విధాలుగా అండ ఉంటా అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- అచ్చంపేట కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



**నాగర్ కర్నూల్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు కేసీఆర్ వెంటే ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో బికే ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షత అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో కేసీఆర్ మేము ఎన్నో అసహనతులను అవమానాలను సైతం అధిరోహిస్తూ, తెలంగాణ రాష్ట్రం సాధించడమే ఏకైక లక్ష్యంగా పోరాటాలు కొనసాగించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమర వీరుల త్యాగాలు మరువలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ హాయంలో రైతుల సంక్షేమానికి ఎన్నో నిధులు కేటాయించామని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ వెంటే ప్రజలు ఉన్నారని తద్వారా లోకల్ బాడీస్ ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. పార్టీలో నాయకులు వస్తుంటారు పోతుంటారని కార్యకర్తలే కీలకమన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కార్యకర్తలు ఎక్కడికి వెళ్లలేదని కేసీఆర్ వెంటే ఉన్నారని మంత్రి వ్యాఖ్యానించారు. అచ్చంపేట కార్యకర్తలు రాజకీయంగా ఆదర్శనీయంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలు పదుల కోసం ఏర్పడ్డ పార్టీలని టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సిద్ధించడానికి పుట్టిన పార్టీ అని టిఆర్ఎస్ పార్టీ రాబోయే ప్రతి ఎన్నికల్లో డంకా మోగించడం ఖాయమన్నారు. ఇక్కడ మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పార్టీ మారిన ఇక్కడి కార్యకర్తలు మాత్రం టిఆర్ఎస్ పార్టీని విడలేదని.. అచ్చంపేట నల్లమల్ల ప్రాంతం ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన గడ్డ అని నికార్సైన కార్యకర్తలు ఇక్కడ ఉన్నారని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని అందరు మాజీ మంత్రులం మాజీఎమ్మెల్యే లు అందరూ కలిసి అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ డంక మోగించే విధంగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ విధి విధానం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్టు చందంగా ఆయన విహార శైలి ఉందని ఆరోపించారు. హాయ్ అన్న తవ్వుకున్న గోతిలో ఆయనే పడ్డాడని బాధ వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చంపేట ఇంచార్జ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్తలు ఒక కమిట్మెంట్తో ఉత్సాహంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల పార్టీ మారిన ఏ కార్యకర్త కూడా టిఆర్ఎస్ పార్టీ వీడకుండా పార్టీ ఆత్మీయ సమ్మేలానికి భారీగా తరలివచ్చిన ప్రతి కార్యకర్తకి శిరస్సు వహించి పాదాభివందనాలు అన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తమ ఫోన్ నెంబర్లకు సంప్రదించి తమ సమస్యలను కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మే ముందుండి ఆదుకుంటామని ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి,అచ్చంపేట సీనియర్ నాయకులు పోకల మనోహర్, మాజీ చైర్మన్ తులసీరామ్, ఎడ్ల నరసింహ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## శ్రీ వాణి శశి మందిర్ హై స్కూల్ లో వరలక్ష్మి వ్రతం పూజలు..




**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక శ్రీవాణి శిశు మందిర్ హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతం ను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ వ్రతం ముఖ్య ఉద్దేశ్యం లక్ష్మీదేవి ఆశీస్సులు పొందడం. ఈ ఉపవాసం పాటించడం ద్వారా ఒక వ్యక్తికి అష్టలక్ష్మి (సంపద, శ్రేయస్సు, శక్తి, భూమి, జ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి) ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. ఈ ఉపవాసం వివాహిత మహిళలకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది భర్త అదృష్టం, దీర్ఘాయువు కోసం ఆచరిస్తారు అని పేర్కొన్నారు.అదే విధంగా రక్షా బంధన్ కార్యక్రమం కూడా చేశారు. నేను నీకు రక్షా నివ్ నాకు రక్షా మనమిద్దరం కలిసి దేశానికి రక్షా అని నినాదాలతో రక్షాబంధన్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్, ఉపదాయబృందాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి తనిఖీ చేశారు. కొత్త ఓటరు నమోదును త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనుల విషయంలో కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయరాదనిఆయన సూచించారు. కొత్త ఓటర్ జాబితా కి సంబంధించి ఓటర్ లిస్ట్ ను పరిశీలించారు. సిఈ ఓ అంట ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ కృష్ణయ్య, సిబ్బంది వారు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు అండ

ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ( టౌన్ )ఆగస్ట్ 08 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసారు.సందర్భంగా ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అనారోగ్యంతో బాధపడే వారికి,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్.. సిబ్బందిపై చర్యలేవి..?

●ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకులో బంగారానికి గ్యారెంటీ లేదు..!
●బంగారం తాకట్టు పెట్టిన .. బాధితుల్లో గందరగోళం నెలకొంది
●ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకులో బంగారం మాయంపై.. అచ్చంపేట పీఎస్ లో పిటిషన్ దాఖలు
●పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్.. విశ్వసనీయమైన సమాచారం
●బాధితులు ఫిరాదు చేస్తే ముత్తూట్ ఫైనాన్స్ పై చర్యలు తీసుకుంటాం
●అచ్చంపేట ఎస్సై విజయభాస్కర్





**నాగర్ కర్నూల్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ముత్తూట్ ప్రైవేట్ బ్యాంకులో తమ అవసరాల నిమిత్తం అచ్చంపేట పట్నానికి చెందిన యాదమ్మ మహిళ తొమ్మిది తోలాల బంగారాన్ని తాకట్టు పెట్టి ఏడు లక్షల రూపాయలు రుణం తీసుకోగా.. అట్టి బంగారాన్ని బ్యాంకు సిబ్బంది రాబరీ చేసి..? లింగాల మండల కేంద్రంలోని కనకాచారి అలియాస్ (రామాచారి) వద్ద బంగారాన్ని కలిగించి సొమ్ము చేసుకున్న మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్న సంఘటన విషయం విధితమే కాగా శుక్రవారం గురువారం రోజు బాధితురాలు అచ్చంపేట పిఎస్ లో ముత్తూట్ ఫైనాన్స్ సిబ్బంది మేనేజర్ నాగరాజు, హరీష్ ఇరువురిపై అచ్చంపేట పిఎస్ లో పిటిషన్ దాఖలు చేసింది. శుక్రవారం విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కి ఇరువురిని పిలిపించి ఎస్సై విచారించి.. బ్యాంకు మేనేజర్ తో మాట్లాడగా.. ఇరు పార్టీలు మేమిద్దరం రాజీ కుదుర్చుకుంటామని 9 తులాల బంగారానికి గాను మధ్యవర్తుల ద్వారా 22 లక్షల రూపాయలకు సెటిల్ చేసి నట్లు .. విశ్వసనీయమైన సమాచారం. ఇదిలా ఉండగా ఇంతటి సంఘటన జరిగిన బ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ అధికారులు విఫలమయ్యారని పట్టణ ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. ముత్తూట్ ఫైనాన్స్ సిబ్బంది రాత్రికి రాత్రి కోట్ల రూపాయల విలువగల తాకట్టు పెట్టిన బంగారం తో సిబ్బంది పరార్ అయితే బాధ్యత ఎవరు వహిస్తారని పలు ప్రశ్నలు ఉత్పన్నంతోపాటు బంగారం తాకట్టు పెట్టిన బాధితుల్లో ఆందోళన మొదలైంది.. పట్టణ ప్రజలు పోలీస్ శాఖకు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ముత్తూట్ ఫైనాన్స్లో ఎంతమంది కస్టమర్లు ఉన్నారు వాళ్ళ బంగారం బ్యాంక్ లాకర్లో సేఫా. లేక 9 తులాల బంగారం సిబ్బంది మాయం చేసి యే తే చ్ఛగా కస్టమర్ కి 22 లక్షల రూపాయలు ఇవ్వడంపై పలు అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇన్ని లక్షల రూపాయలు ఎక్కడి నుంచి ఇస్తున్నారు సిబ్బంది రేపటినాడు బ్యాంక్లో ఉన్న గోల్డ్ తో ఉడాయిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని తద్వారా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు ముత్తూట్ ఫైనాన్స్ పై విచారించి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా నివారిస్తే బాగుంటుందని ముత్తూట్ ఫైనాన్స్ ఖాతాదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ముత్తూట్ ఫైనాన్స్ ఎండి గాని ముత్తూట్ ఫైనాన్స్ వ్యవస్థాపకులు ఉన్నత శాఖ అధికారులు బ్యాంకులో కుదపెట్టిన బంగారం ఉన్నదా లేదా బ్యాంక్.. పత్రికల ప్రతినిధులకు ప్రకటనలు ఇచ్చి మమ్మల్ని కాపాడాలని ఖాతాదారులు ప్రకటన ద్వారా కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన సెటిల్మెంట్లతో బయటపడితే.. రేపటి నాడు ఇలాంటి ఘటనలు పునరావతం అయితే బాధ్యత ఎవరు వహిస్తారని ఖాతాదారులు ప్రశ్నిస్తున్నారు :ముత్తూట్ ఫైనాన్స్ పై రాతపూర్వకంగా ఫిరాదులు అందితే బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం: అచ్చంపేట ఎస్సై విజయభాస్కర్ అచ్చంపేట కేంద్రంలోని ముత్తూట్ ఫైనాన్స్లో తొమ్మిది తులాల బంగారాన్ని కాజేశారని అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన యాదమ్మ గురువారం రోజు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేమని ఎస్సై విజయ్ భాస్కర్ వివరణలో పేర్కొన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ లోని బ్యాంక్ ఖాతాదారులు ఎవరైనా సరే.. తమ వద్దకు వచ్చి పిటిషన్ రూపంలో ఫిర్యాదు చేస్తే.. ముత్తూట్ ఫైనాన్స్ పై చట్టపరంగాపరంగా చర్యలు చేపట్టుతామని ఎస్సై వివరించారు. కాగా బోత్ పార్టీస్ కాంప్రమైజ్ అయితే మేము ఏమి చేయలేమని ఎస్సై విజయభాస్కర్ వివరణ తెలిపారు. ఇలాంటి పునరావతం కాకుండా నిఘా ఏర్పాటు చేస్తామని ఎస్సై తెలిపారు.

# సత్యసాయి మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**భక్తి శ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 08 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు సత్యసాయి సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్ తెలిపారు.సత్యసాయి ఆలయ ప్రధాన పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ వరలక్ష్మీ వ్రతాలను వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షీర సాగరం నుండి జన్మించిన మహాలక్ష్మి దేవి,సోదరుడు చంద్రుడు, పూర్ణ కాంతి సమయంలో పరమ శివుని పార్వతి దేవి వరంగా కోరిన వ్రతమే వరలక్ష్మీ వ్రతమని,వరలక్ష్మి వ్రత విశిష్టతను తెలుపుతూ స్త్రీ సూక్తం ఆధారంగా చారుమతి బ్రాహ్మణ మహిళ ఆచరణతో పూజించి,భారతీయులకు అందించిన వరమని,అమ్మవారిని వివిధ విశేష పూజాద్రవ్యాలు,ప్రత్యేక మంత్రాలతో పూజించిన వారికి అష్టైశ్వర్యాలు,వారి కుటుంబం సౌభాగ్యం, ఆరోగ్యంగా ఉంటుందని ధన,ధాన్య ,ధైర్య,సిద్ధి , శౌర్య,విద్య,సంతానం,ఆరోగ్యం,ఐశ్వర్యాలు, వరాలు పొందుటకు అత్యంత సులభమైన మార్గం వరలక్ష్మీ వ్రతమని అన్నారు.శ్రావణ మాసంలో మహా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం, శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు అమ్మవారిని వరలక్ష్మీ రూపంలో పూజించడం విశిష్ట పుణ్య ఫలితం అందుతుందని అన్నారు. అమ్మవారిని కొలిచిన వారికి కొంగు బంగారంగా వరాలు ప్రాప్తి,అందజేస్తుందన్నారు.అనంతరం ఆలయంలో బాబావారి భజనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి,63 కుటుంబాల మహిళలు ఒకరికి ఒకరు సాంప్రదాయంగా, వాయనాలు, పసుపు కుంకుమలు, అందజేసుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి సామూహిక భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి మహిళా సభ్యులు శారదమ్మ, కొండూరు లలిత,ఎలిమి సునీత,నాగమణి బాలమణి, అరుణ, శివమ్మ, శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఎలిమ ఈశ్వరయ్య, సభ్యులు మన్యపు రెడ్డి, వెంకట్ శెట్టి, విజయ భాస్కర్, పాండు రంగారెడ్డి, రాజు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## 13న సీతాఫలాలసేకరణకు వేలం పాట

**: జిల్లా అటవీ అధికారి**

**మహబూబ్ నగర్ ఆగస్టు 08 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా పరిధిలోని అడవిలో సీతా ఫలాల సేకరణకు ఈ నెల 13న వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా జిల్లా అటవీ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే ఆసక్తి గల వ్యక్తులు రూ.5000 ధరావత్తు చెల్లించి ఈ వేలం పాట లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. మహబూబ్ నగర్ రేంజ్ పరిధిలోని ఎస్ఎస్ఎస్ లకు కేటాయించిన ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాల్లో సీతా ఫలాలు సేకరణకు ఈ వేలం పాట జరుగుతుందని తెలిపారు. నవాబ్ పేట, మహమ్మదాబాద్ అడవుల్లో సీతా ఫలాలు సేకరణకు ఆసక్తి గల వ్యక్తులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో పని దినాల్లో సంప్రదించాలని సూచించారు

## వాసవి-వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మ వారికి చీల సారె సమర్పణ



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 08 ప్రజా జ్యోతి** శ్రావణ మాసం సందర్భంగా వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శు క్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి భక్తి భక్తిశ్రద్ధలతో శ్రావణ మాస ప్రత్యేకంగా చీర సారెను సమర్పించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అర్పణ చేసిన చీర సారెతో పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో హకీమ్ రాజేష్, మిడిదిడ్డ రాధాకృష్ణ,బిల్లకంటి హరిబాబు, కొట్ర బాలాజీ, చిగుళ్లపల్లి రమణ, నారాయణ పాల్గొన్నారు. వాసవి వనిత క్లబ్ సభ్యులు కొట్ర హేమరాణి, పాలాది సాయి లీల, బిల్లకంటి రజిత రాణి తదితరులు పాల్గొన్నారు. వనితలతో పాటు భక్త మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షులు అర్థం సాయికృష్ణ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ద

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 8**

ఖమ్మం సోదరీ సోదరీమణులకు మధ్య బంధాన్ని మరింత బలపరిచే విధంగా రాఖీ పౌర్ణమి పర్వదినంసందర్భంగా సోదరీ సోదరీమణులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు సోదరీ సోదరీమణులు మధ్య ప్రేమ అనురాగం ఆప్యాయత పరస్పర రక్షణ ప్రతీక అని పేర్కొన్నారు కుటుంబ విలువలు ఆప్యాయతలు పెంపొందించే విధంగా రాఖీ పండుగ జరుపుకోవాలని మనస్ఫూర్తిగా సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు